

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

29 జనవరి 2026 పేజీలు : 08


భక్తులకు దేవాదాయ శాఖపై నమ్మకం కలిగించేలా

# కృషి చేయాలి

- సమాజ హితమే.. దేవాదాయ శాఖ లక్ష్యం
- 18 నెలల్లో అనేక సంస్కరణలు
- కోట్లాది రూపాయలతో ఆలయాల పునర్నిర్మాణ పనులు
- రూ.603 కోట్లతో 498 ఆలయాల అభివృద్ధి
- జిల్లాలో 58 ఆలయాలకు 118.45 కోట్లు : మంత్రి ఆనం



వివరాలు 7లో

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు

కొత్త, పాత నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేయండి

నా విజయానికి కష్ట పడ్డ ప్రతి కార్యకర్త నాయకుడే..

అపోహలు వీడి ఏ సమస్య ఉన్నా.. నా వద్దకు రండి, పరిష్కరిస్తాను

ప్రజలకు మంచి చేస్తున్నాం, ప్రజలు మనవైపు ఉన్నారు.

విడవలూరు మండల టీడీపీ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



## జెండా మోసిన కార్యకర్తల కష్టం..

# నాకు తెలుసు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు లోకేష్‌ల వరకు సంక్షేమం, అభివృద్ధే తెలుగుదేశం పార్టీ విధానమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండల టీడీపీ ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. పది మందికి సేవ చేయాలన్న ఉద్దేశంతోనే రాజకీయాలలోకి వచ్చినట్టు పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన 20 నెలలో విడవలూరు మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. నాయకులే కాదు ప్రజలు కూడా తమ వైపు ఉన్నారని, విడవలూరు మండలంలో

-మిగతా 2లో

పది మందికి సహాయం చేసే వ్యక్తి

# మంత్రి నారాయణ

- దుష్ప్రచారాలు నమ్మవద్దు..
- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నిరుపేదలు తమ కాళ్ళపై నిలబడే విధంగా వ్యాపారస్తులను చేస్తూ మంత్రి పొంగూరు నారాయణ ప్రభుత్వం నుంచి.. తన సొంతంగా ఆర్థిక సహాయం చేస్తున్నారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల పేర్కొన్నారు. స్థానిక 51వ డివిజన్ సుబేదార్ పేట, కన్యకల హాస్పిటల్ లైన్‌లో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ఆనుకొని ఉన్న రోడ్‌సైడ్‌లోని 25 అంగళ్లను ఎత్తి వేస్తారని ఎవరో దుష్ప్రచారం చేయడంతో భయ భ్రాంతులకు గురైన వ్యాపారవేత్తలను పరామర్శించేందుకు.. ఆ డివిజన్ జనసేన నాయకులు సనత్ సూచనలతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల ఆ ప్రాంతాన్ని సందర్శించి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కిషోర్ గునుకుల మాట్లాడుతూ.. నిరుపేదల

-మిగతా 2లో

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగండి

- మనల్ని బలమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికే జీవితంలో కష్టాలొస్తాయి.. దృఢంగా ఎదుర్కోవాలి
- కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి



వివరాలు 6లో

నూటికి నూరు శాతం

## ఫలితాలే లక్ష్యం

సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి



8లో..

48 గంటల్లోగా నూతన మేయర్

## నోటిఫికేషన్ విడుదల చేయాలి

- ఆమరణ నిరాహార దీక్షకు శ్రీకారం
- గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై గ్రామ గ్రామాన ఉద్యమం
- ప్రభుత్వ తీరును ఎండగట్టిన గిరిజన నేత జయవర్ధన్



>> 4లో..

# యూరియా ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వమిది

### మాజీ మంత్రి కాకాణి విమర్శ






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రైతులకు యూరియా ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం ఇదని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధ నరెడ్డి విమర్శించారు. నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ సూళ్లూరుపేట సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నర్సింహారెడ్డి, రైతులతో కలిసి వెళ్లిన కాకాణి గోవర్ధనరెడ్డి యూరియా సమస్యపై ఆందోళన చేసి అనంతరం జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణికి రైతులు పడుతున్న ఇబ్బందులను ఫోటో రూపంలో చూపించి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుకు అవసరమైన యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేక ఇప్పటికే తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని, ఇప్పుడు యూరియా కూడా దొరక్కపోవడంతో అన్నదాతలపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి ఇది పరాకాష్ట అన్నారు. రాష్ట్రంలో ఉచిత పంటల బీమా అటకెక్కించడంతోపాటు రాష్ట్రంలో ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, గిట్టుబాటు ధర లేదు, ఇప్పుడు యూరియా కూడా లేకుండా చేస్తే రైతులు ఎలా బతకాలన్నారు. యూరియా కొరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు సమీక్షా సమావేశలు పెట్టి అధికారులకు ఆదేశాలు ఇస్తారనుకుంటే ఎక్కడా ఆ పరిస్థితి కనబడటం లేదన్నారు. టీడీపీ నేతలకు, వారికి కావాల్సిన వారికి మాత్రమే అంతంత మాత్రంగా యూరియా ఇస్తూ.. మిగిలిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబుకి వ్యవసాయం అంటే నిర్లక్ష్యం, రైతులంటే అసహ్యం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని, పెట్టుబడి సాయం అందించారని, ఈ క్రాఫ్ సిస్టం తీసుకొచ్చి పంటలు వేసుకున్న వెంటనే ఈ క్రాఫ్ బుకింగ్ పూర్తి చేయడం, ఈ క్రాఫ్ అయిన వారికి ఉచిత పంటల బీమా అందించారని గుర్తు చేశారు. అధికార పార్టీ నేతలు, ప్రైవేట్ డీలర్లతో కుమ్మక్కై రైతులకు అందాల్సిన యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.267.50 కాగా, మార్కెట్‌లో రైతులు బస్తాకు రూ.450 నుండి రూ.500 వరకు అధిక ధర చెల్లించాల్సి వస్తోందన్నారు. రేషన్ బియ్యం కొరకు కార్డులు ఇచ్చినట్టు, యూరియా కొరకు రైతులకు కార్డులు ఇచ్చి, ఎకరాకు మూడు బస్తాలే ఇస్తామన్న సిగ్గు మాలిన, నీతి లేని దద్దమ్మ ప్రభుత్వం అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు సజావుగా రైతులకు అందించి, పంటలకు గిట్టు బాటు ధర కల్పిచామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసి దళారీలకు కొమ్ముకాస్తోందన్నారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని, సాగు పనులు వదిలేసి ఎరువుల కోసం తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడన్నారు. రైతులకు అందాల్సిన యూరియాని లారీలలో దిగిన వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు ట్రాక్టర్‌లలో అక్రమంగా అన్యాయంగా తరలించకపోతుంటే.. రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. చంద్రబాబు వ్యవసాయం ఎందుకు దండగ అంటూ, బియ్యం ఎవరూ తినడం లేదని, అందరూ చపాతీలు, రొట్టెలు తింటున్నారని అంటున్నాడని, నెల్లూరు జిల్లాకు వరప్రదాయని లాంటి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను అర్ధాంతరంగా ఆపేశాడన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తాము రహస్య సమావేశం నిర్వహించుకుని, చెప్పిన పిదప రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపేశాడని తెలిపితే.. దానిమీద నోరు మెదపలేక డైవర్స్ పాలిటిక్స్ మాట్లాడుతున్నాడని తెలిపారు. యూరియా కొరతను వెంటనే తీర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, రైతుల సమస్యలపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే.. వైసీపీ నేతృత్వంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్దపీట

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
### 13 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా విద్యా శిక్షణ సంస్థ భవన నిర్మాణాలకు శంఖుస్థాపన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల స్థానాన్ని కంప్యూటర్ లాంటి యంత్రాలు ఎన్ని వచ్చినా భర్తీ చేయలేవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 13 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో నూతన భవన నిర్మాణాలకు ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు శిక్షణ అందించే జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కోవూరు నియోజకవర్గంలో ఉండడం గర్వకారణం అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తలపెట్టిన విద్యా సంస్కరణల నేపథ్యంలో 1990లో నిర్మించిన డైట్ కళాశాల శిథిలావస్థకు చేరిన కారణంగా నేడు పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పల్లిపాడులోని జిల్లా శిక్షణ సంస్థ ఎందరో గొప్ప ఉపాధ్యాయులను అందించిందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. శంఖుస్థాపన చేసిన నూతన భవనంలో మారిన కాలానికి అనుగుణంగా డిజిటల్ క్లాస్ రూమ్స్, అత్యాధునిక లైబ్రరీ, శిక్షణ పొందే ఉపాధ్యాయులకు డార్ మెట్రిలు, బోధనా సిబ్బందికి స్టాఫ్ క్వార్టర్స్, విశాలమైన సెమినార్ హాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం సాంకేతికత విద్యార్థుల అరచేతుల్లోకి వచ్చేసిందని, ఉపాధ్యాయులు ఇప్పుడు కేవలం పాఠ్యపుస్తకాల బోధనలకే పరిమితం కాకుండా సాంకేతికతను విద్యార్థులు సరైన మార్గంలో ఎలా వాడాలో నేర్పే 'మెంటార్స్'గా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన గురువులు సమాజానికి మార్గం చూపే దిక్సూచిలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కాంటాక్టర్, ఇంజినీర్లకు సూచించారు. గ్రామీణ వాతావరణంలోప్రకృతి ఒడిలో వున్న పల్లిపాడు ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో పచ్చదనం పెంచడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. పల్లిపాడు వద్ద పెన్నానది పొర్లుకట్టలు బలోపేతం చేయాలని స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పెన్నా పొర్లు కట్టల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓఆర్ బాలాజీ రావు, సమగ్ర శిక్ష అభియాన్ ఈఈ వెంకటరత్నం, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ రవి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, పిఎల్ రావు, మీవీజు డైరెక్టర్ వీరేంద్ర నాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ శ్రీహరికోట విజయలక్ష్మి, చాముండేశ్వరి ఆలయ ఛైర్మెన్ గుండ్ర కృష్ణారెడ్డి, డిస్ట్రిబ్యూటర్ కమిటీ వైస్ ఛైర్మెన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డిలతో పాటు డైట్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది మందికి సహాయం చేసే వ్యక్తి మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

పక్షాన నిలబడే వ్యక్తి, అవసరమైతే ప్రభుత్వ సహాయంతో పాటు తన సొంత ఆర్థిక సహాయం కూడా అందిస్తూ వ్యాపారవేత్తలను ఆదుకుంటున్న వ్యక్తి మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. దాదాపు 40 సంవత్సరాలుగా ఇదే వృత్తిలో, ఇదే ప్రాంతంలో జీవనాధారం కొనసాగిస్తున్న ఈ 25 అంగళ్లకు నారాయణ అన్యాయం చేస్తారనే దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని స్పష్టం చేశారు. ఈ 25 అంగళ్లపై దాదాపు వంద మందికి పైగా కుటుంబాల ఉపాధి ఆధారపడి ఉందని, వారికి ఏవైనా ఇబ్బందులు వస్తే జనసేన పార్టీ తరఫున తాము, అలాగే సిటీ ఎమ్మెల్యేగా మంత్రి పొంగూరు నారాయణ ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనీయకుండా పూర్తి బాధ్యత తీసుకుంటారని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రత దృష్ట్యా ఏవైనా సమస్యలు తలెత్తితే, ఇది క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ హద్దులకు లోబడి ఉందని, నిబంధనల ప్రకారం తగిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని, వ్యాపారవేత్తలకు పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అశోక్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టం నాకు తెలుసు



(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ నాయకులందరూ ఐకమత్యంగా ఉంటూ.. ఇక్కడ మరో పార్టీకి అవకాశం లేదన్నట్టుగా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. పది మందికి సేవ చేయాలన్న ఉద్దేశంతోనే పలువురు నాయకులు టీడీపీలో చేరారని, కొత్త.. పాత నాయకులు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అండగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. నాయకుల మధ్య ఏమైనా స్వల్ప విభేదాలుంటే కలిసి కూర్చొని పరిష్కారించుకోవాలని కోరారు. తన విజయం కోసం పని చేసిన ప్రతి కార్యకర్త కూడా నాయకుడినని, కార్యకర్తలకు ఏ సమస్య ఉన్నా.. స్థానిక నాయకుల దృష్టికి తేవాలని తెలిపారు. అలాకాని పక్షంలో నేరుగా తన వద్దకు రావచ్చని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కార్యకర్తలను కోరారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులని, పార్టీ జెండా మోసిన కార్యకర్తల కష్టం తనకు తెలుసన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాటలతో సమావేశానికి హాజరైన కార్యకర్తలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిముకుల కృష్ణ చైతన్య, టీడీపీ సీనియర్ నాయకులు విజయ భానురెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి బెజవాడ మల్లీశ్వరి, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సత్యంరెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డిలతో పాటు మండల నాయకులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## శీలం పద్మావతి నేత్రదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం రాజీవ్ నగర్‌కు చెందిన శీలం పద్మావతి (74) వృద్ధాప్య సమస్యలతో బుధవారం ఉదయం మరణించారు. కావలి రెడ్ క్రాస్ జీవిత సభ్యులు గరిశా సునీల్ కుమార్ ప్రేరణతో, కుమారులు సురేష్ రాజా, సునీల్‌లు ఆమె నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ తల్లి మరణించినా మరో ఇద్దరు అంధులకు చూపు కల్పించడం తమకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. నెల్లూరు మోడరన్ ఐ బ్యాంకు సిబ్బంది వేణు బృందం సేకరించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, రెడ్‌క్రాస్ జిల్లా పాలక మండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగ కన్వీనర్ మాట్లాడుతూ.. కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన ఇది 167వ నేత్రదానమని తెలిపారు.

# ముంపు బాధిత నిరుద్యోగులు

● ఆధైర్యాపడాల్సిన అవసరం లేదు ● సోమశిల, కండలేరు ముంపు ఉద్యోగాల భర్తీకి చర్యలు ● రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ అమలు ● ప్రస్తుతం ఖాళీల వివరాలు సేకరించే పనిలో అధికారులు ● అర్హులైన లబ్ధిదారులందరికీ ఉద్యోగ అవకాశాల కల్పన ● త్వరలోనే ప్రక్రియ కార్యాచరణ అమలుకు శ్రీకారం ● జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీరు ఎంఎల్ఎన్ ప్రసాద్ రావు



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** జల పరిరక్షణ శాఖలో అంతర్భాగమైన సోమశిల కండలేరు రిజర్వాయర్ల పరిధిలోని ముంపుకు గురైన కుటుంబాల తాలూకు బాధిత నిరుద్యోగులు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎన్టీఆర్ జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీరు ఎంఎల్ఎన్ ప్రసాద్‌రావు భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన **మేజర్‌న్యూస్‌**తో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు జల వనరుల శాఖలో అంతర్భాగమైన సోమశిల, తెలుగు గంగ పరివాహక ప్రాంతాల్లోని ముంపు బాధిత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతో చక్కటి ఉపాధి కల్పించేందుకు అవసరమైన ఖాళీలను గుర్తించే ప్రక్రియను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి వివరాలతో కూడిన నివేదికలు పక్కాగా సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. తెలుగు గంగలో అంతర్భాగమైన కండలేరు ముంపు బాధితుల్లో అర్హులైన అవార్డుదారుల కుటుంబాలకు సంబంధించిన నిరుద్యోగులు చేసుకున్న దరఖాస్తుల్లో మొదటి వ్యక్తి కింద 168 మందికి గాను 138 మంది లబ్ధిదారులకు పోస్టింగులు ఇవ్వడం జరిగిందని మరో 24 మంది లబ్ధిదారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. అదేవిధంగా రెండో విడతకు సంబంధించి మొత్తం 106 దరఖాస్తులకు గాను 20 ఖాళీలు భర్తీ చేయడం జరిగిందని మరో 85 మందికి పోస్టింగులు ఇవ్వాల్సి ఉండగా అప్పట్లో అసలు జాబితాలో పేరు లేని వ్యక్తి కోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేయడంతో ముంపు బాధిత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేశీదుకు చేపట్టాల్సిన నియామకాల ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందన్నారు. కోర్టు నుంచి స్పష్టమైన ఆదేశాలు అందే వరకు ఖాళీల భర్తీపై ముందడుగు వేసే పరిస్థితి లేనందున, కోర్టు తీర్పు వచ్చేలోపు ఉన్నతాధికారుల దిశా నిర్దేశిత, మార్గదర్శకాలతో ఆయా విభాగాల్లోని ఖాళీల వివరాలు సేకరించి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకంగా చేపట్టనున్న ముంపు బాధితులకు ఉద్యోగ అవకాశాలతో ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియలో అర్హులైన లబ్ధిదారులందరికీ పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సోమశిల కండలేరు రిజర్వాయర్లలో నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఐఏబి తీర్మానం ప్రకారం ఆయా జలాశయాల పరివాహక ప్రాంతాల్లో పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గదర్శకాలు, అధికారుల కృషి, రైతులు ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యాలతో సోమశిల కండలేరు జలాశయాల ప్రస్థానాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.

## స్మశాన వాటిక స్థలం ఆక్రమణపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



**వరికుటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేంపాడు పంచాయతీ ఎస్సీ కాలనీలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారని ఆరోపిస్తూ కాలనీ వాసులు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 181/2లో 1.76 సెంట్ల భూమి గత వందేళ్లుగా స్మశాన వాటికగా ఉపయోగంలో ఉందని, ఈ స్థలంలో ఇప్పటివరకు గ్రామంలో మరణించిన వారందరినీ ఖననం చేస్తూ వస్తున్నామని వారు తెలిపారు. అయితే తాజాగా అదే గ్రామానికి చెందిన రెవెన్యూ చిరు చెద్యోగి ఈ భూమి మొత్తం తనదేనని చెబుతూ అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఇందుకు అనుగుణంగా రెవెన్యూ రికార్డులను కూడా తారుమారు చేస్తున్నాడని ఆరోపించారు. అతడి పై విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ పేరుతో పలువురికి ఇక్కట్లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పెన్షన్లు, రేషన్‌కార్డులు, కార్డుల్లో మార్పులు,చేర్పులు, ఇతర ప్రభుత్వ సంక్షేమపథకాలకు మ్యాపింగ్ అనేది ఇబ్బందికరంగా మారిందని పలువురు వాపోతున్నారు. సర్వే పేరుతో కొందరు సిబ్బంది ఆయా కుటుంబాలవారిని వివరాలు అడగకుండానే వివరాలు నమోదు చేసుకొని మ్యాపింగ్ చేశారని చెబుతున్నారు. ఒక కుటుంబంలోని కుమారులు, కుమార్తెలు వివాహానంతరం ప్రత్యేకంగా ఉంటూ ప్రత్యేక రేషన్‌కార్డులు పొందినా ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో ఉన్నా ఒకే ఇల్లుగా ఆన్‌లైన్‌లో ఈ మ్యాపింగ్ చూపుతోంది. ప్రత్యేకంగా రేషన్‌కార్డు ఉన్నా ప్రత్యేక కుటుంబంగా పరిగణించకుండా రెండు కార్డులవారికి ఇబ్బందిగా మారిందని, ఒక కార్డులో వారి ఇంటిస్థలం, విద్యుత్‌బిల్లులు అధికంగా ఉన్నా, ట్యాక్సులు చెల్లిస్తున్నా మరో కార్డుదారులు కూడా రేషన్‌కార్డుకు అర్హత కోల్పోతున్నారని పలువురు వాపోతున్నారు. సంక్షేమ పథకాలకు తక్కువ వేతనాలున్న అంగన్‌వాడీలు, రెవిన్యూసహాయకులు తదితరులకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలంటూ సంక్షేమపథకాలకు అర్హత లేకుండా ఉందని వారంతా తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని, అంగన్‌వాడీలు, గ్రామసహాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరాల వేతనాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందరికీ సంక్షేమ పథకాలందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# బంగ్లాదేశ్‌లో 2026 ఆర్డినెన్స్‌తో హిందువులకు రక్షణ కరువు : బీజేపీ నేత



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రొటెక్షన్ అండ్ లయబులిటీ డిటర్మినేషన్ ఆర్డినెన్స్ 2026ను బంగ్లా ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ ఆర్డినెన్స్ ప్రకారం జూలై 2024లో తిరుగుబాటు పేరుతో జరిగిన హింస కేసులన్నీ రద్దు చేయబడుతున్నాయి. తిరుగుబాటు ప్రారంభమైన రెండు నెలల లోనే 82 హిందువుల హత్యలు జరిగాయి. మానభంగాలు ఆలయాలు ఆస్తులు విధ్వంసం దాడులు హత్యపై 2675 సంఘటనలు ఈ ఆర్డినెన్స్ ప్రకారం రద్దు కాపాడుతున్నాయి. 17 నెలల్లో 342 మహిళల మానభంగాలు. ఈ ఒక జనవరి నెలలో 12 హిందూ యువకుల హత్యలు జరిగాయి. ఈ కేసులన్నీ రద్దు కాబడ్డాయి. భవిష్యత్తులో ప్రతిపక్ష హసీనా పార్టీ కార్యకర్తలపై మరియు మైనారిటీ హిందూ క్రిస్టియన్స్‌పై దాడులు దురాగతాలు జరిగిన ఈ చట్టం ప్రకారం కేసులు నమోదు కావు.. ప్రజాస్వామ్య ముసుగులో జీవించే హక్కులు కాలరాస్తు బంగ్లాదేశ్ ప్రభుత్వం 2026 ఆర్డినెన్స్ తేవడం ఆందోళన కలిగిస్తుందని రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వక్త 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వచ్చేనెల 27, 28వ తేదీల్లో గుంటూరు శంకర్రెడ్డి ప్రకృతి వైద్యశాల ఆవరణలో జరిగే రాష్ట్రస్థాయి వక్త 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘ సీనియర్ నాయకుడు షేక్ దస్తగిరి అహ్మద్ పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయం, వేణు నర్సింగ్ హోంలో వైద్యులు కె.వేణుగోపాల్, ఎంఈవో శ్రీనివాసులు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే మాట్లాడే నైపుణ్యానికి పదును పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువతో దాగి ఉన్న ఉపన్యాస నైపుణ్యాలను వెలికి తీసేందుకు వక్త 2026 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవితకై పాఠశాలలు, కళాశాలల్లో ఈ పోటీలను నిర్వహించి తోడ్పాటునందించాలన్నారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకులు గాజుల మున్నా, ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధులకు హోమియో బెస్ట్ : డాక్టర్ కరుణాకర్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కొత్తురు సమీపంలో గల ఏపి మైనార్టీ బాలుర గురుకులంలో బుధవారం ఉచిత హోమియోవైద్యశిబిరాన్ని ఇనమడుగు హోమియో వైద్యులు కరుణాకర్ నిర్వహించారు. దాదాపు 250మంది విధ్యార్థులను పరిక్షించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి తగిన హోమియోమందులు అందరికి ఇచ్చారు. చాల మందిలో చర్మవ్యాదులు ఉన్నాయి. ముఖ్యంగా తామర, గజ్జి, మొటిమలు, ఏగ్జిమా, దురదులతో బాదపడుతున్నారు. అల్లోపతి మందులను కూడా వాడిన ఫలితం కనపడలేదని వారు తెలిపారు. అలాంటి మొండి చర్మవ్యాదులకు హోమియోపతి చాలమంచి విదానమని అందరికి తగిన హోమియోమందులను ఇచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి తగుసూచనలను, ఓకరినుండి ఇంకోకరికి వ్యాప్తిచెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆహార నియమాలను సూచించారు. ఇంకా కొంతమందిలో ఆస్మా, దగ్గు, జలుబు వంటివి ఉన్నాయి వాటికి తగిన మందులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ స్టాఫ్, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఐటీడీఏ ఆర్థిక సహాయం



**వరికుంటపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని తూర్పు రొంపి దొడ్ల ఎస్టీ కాలనీకి చెందిన మేకల గణేష్ తలుపుల రమేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన విషయం విధితమే. ఈ మేరకు బుధవారం ఐటీడీఏ పీవో సుజాత ఆదేశాల మేరకు ఐటీడీఏ తాసిల్దార్ నిరంజన్, వీఆర్వో మనోహర్ మృతుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల నగదు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు.

## నూరు శాతం పన్నులు వసూలు చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు వచ్చేనెల 15వ తేదీలోపు ఇంటి, కొళాయి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీఓ మోహన్ రావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా ఇప్పటివరకు వసూలు చేసిన పన్నుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోపు పన్నులు వసూలు చేయకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 48 గంటల్లోగా నూతన మేయర్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- లేకుంటే ఆమరణ నిరాహార దీక్షకు శ్రీకారం
- గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై గ్రామ గ్రామాన ఉద్యమం
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించిన గిరిజన నేతలు
- ప్రభుత్వ తీరును ఎండగట్టిన గిరిజన నేత జయవర్ధన్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గత మేయర్ పొట్లూరి స్రవంతి పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెల 10 రోజులు కావస్తున్న ఇంతవరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం దారుణమని గిరిజన నేత పొట్లూరి జయవర్ధన్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరుతూ బుధవారం స్థానిక వీఆర్సీ సెంటర్లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గిరిజన సంఘాల నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జయవర్ధన్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం తమ సొంత రాజ్యాంగాన్ని అమలు చేయడం బాధాకరమన్నారు. నూతన మేయర్ ఎంపికపై నోటిఫికేషన్ విడుదల చేయడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. దీనిపై జిల్లా పెద్దలు ఎందుకు పెదవి విప్పడం లేదని మండిపడ్డారు. గిరిజనుల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అంటూ జయవర్ధన్ సూటిగా ప్రశ్నించారు. జిల్లాలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై గ్రామ గ్రామానికి తిరిగి అన్ని పార్టీ నేతలను, ప్రజా సంఘాలను కలిసి వివరిస్తామని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి 48గంటల లోపల నూతన మేయర్ ఎంపికపై నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రిలే నిరాహార దీక్షలు, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని జయవర్ధన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక, బాపట్ల వెంకపతి యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు, బీఎల్ శేఖర్ గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,యండెటి సురేంద్ర, చౌటూరు శ్రీనివాసులు, తాళ్ల ఏడుకొండలు, గంధల్ల నరేష్, యాకసిరి లోక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

## ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరవ వ్యాప్తంగా తీవ్ర సమస్యగా ఉన్న దోమల నివారణకు డివిజన్ల వారీగా ప్రణాళికబద్ధంగా చర్యలను చేపట్టి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ మేయర్, కమిషనర్ వైఓ నందన్ లు పాల్గొని వివిధ అంశాలపై శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేయర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ప్రజలకు ఆరోగ్యకర జీవనానికి అవసరమైన ఏర్పాట్లు అందించడం ప్రధాన బాధ్యత అని తెలిపారు. దోమల మందు పిచికారీని డ్రైను కాలువలతో పాటు చెట్లు, పొదలలో పిచికారి చేయడంతో పాటు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టడం, కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమలను నియంత్రించేందుకు అవకాశం ఉందని ఇన్‌చార్జ్ మేయర్ తెలియజేశారు. కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయడం, మలమూత్ర విసర్జన చేయడం, నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడటం, భవన నిర్మాణాల వ్యర్థాలను రోడ్లపై వేయడం తదితర వాటిపై కఠినంగా వ్యవహరించి అపరాధ రుసుములు విధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాటికి సంబంధించిన అపరాధ రుసుములను చెల్లించేందుకు నూతనంగా రూపొందించిన 'స్వచ్ఛ నెల్లూరు' యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలని శానిటేషన్ విభాగానికి సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ వెటర్నరీ వైద్యులు మదన్మోహన్, మలేరియా విభాగం అధికారి డాక్టర్ జిజియా, టీపీఆర్ఓ వాసు బాబు, శానిటేషన్ విభాగం అధికారులు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు గ్రూప్ 2కు ఎంపిక



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 తుది ఫలితాలలో అనంతసాగరం మండలం కు చెందిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు ఎంపికయ్యారు. కచ్చి దేవరాయపల్లి గ్రామానికి చెందిన పోతల శ్రీనివాసులు, సోమశిల గ్రామానికి చెందిన ఏ వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. పోతల శ్రీనివాసులు ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఏ.వెంకటేశ్వర్లు అనంతసాగరం మండలం మంచాలపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కచ్చి దేవరాయపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లినేని ప్రభాకర్ పోతల శ్రీనివాసులను, సోమశిల గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఎం.కృష్ణ ఏ వెంకటేశ్వర్లను అభినందించారు. మండలంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు గ్రూప్2 ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మల్టీస్కిల్ టెక్నీషియన్ శిక్షణ సర్టిఫికేట్ పంపిణీ




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పిపల్ ట్రీ ఫౌండేషన్ నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం ఇటీవల విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హరి పందు రంగస్వామి (జిఎం, స్వర్ణా టోల్‌వే), సంపత్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్, పిపల్ ట్రీ ఫౌండేషన్), ఎస్.సురేష్ రెడ్డి (ప్రాజెక్ట్ హెడ్, పిపల్ ట్రీ ఫౌండేషన్), క్రాంతి (సెంటర్ హెడ్) హాజరై విద్యార్థుల ప్రతిభ, కృషిని అభినందించారు. గ్రామీణ యువతకు నైపుణ్యాలను అందించి ఉద్యోగావకాశాలను కల్పించడం లక్ష్యంగా స్వర్ణా టోల్‌వే, పిపల్ ట్రీ ఫౌండేషన్ కలిసి ఈ శిక్షణా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలో కొత్త బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. శిక్షణలో చేరే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం వంటి సదుపాయాలు కల్పించబడతాయని, శిక్షణ తరువాత ఉద్యోగ నియామక మేళా కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప స్వామి దేవస్థాన

# 40వ ప్రతిష్ట వార్షికోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలోని శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం నందు 1987 ఫిబ్రవరి 8వ తేదీన రోహిణి నక్షత్రం నాడు శ్రీ స్వామి అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేకం జరిగింది. ఈ సంవత్సరం జనవరి 28వ తేదీ బుధవారం రోహిణి నక్షత్రం సందర్భంగా 40వ సంవత్సర శ్రీ స్వామి అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం వలనే, ఈ సంవత్సరం అయ్యప్ప స్వామి దేవస్థానం విశేష పుష్పాలంకరణతో కళకలలాడగా కేరళ తంత్రి గార్లచే విశేష పూజలు, అభిషేకములు, ప్రసాద వినియోగం, తదుపరి భక్తులకు అన్నప్రసాద వితరణ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు.

# కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు : డిప్యూటీ డిఈఓ



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆత్మకూర్ డివిజన్ డిప్యూటీ డీఈవో జానకి రామయ్య తెలిపారు. బుధవారం పదో తరగతి విద్యార్థులతో వందరోజుల పరీక్ష ప్రణాళిక విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 8 సైకిల్స్ రూపంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి సైకిల్ పరీక్షల్లో విద్యార్థులు తాము రాసిన పరీక్షల్లో ఎన్ని మార్కులు వచ్చాయో రెండో సైకిల్ పరీక్షకు ఎలా సన్నద్ధమవ్వాలో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతి సైకిల్ పరీక్షల్లో పురోగతి సాధిస్తూ ఫైనల్ జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి చదువుతున్న స్కూలుకు మండలానికి మంచి పేరు వచ్చే విధంగా పరీక్షా ఫలితాలు సాధించాలని తెలిపారు. అర్థం చేసుకొని సుష్టంగా చదివితే తక్కువ సమయంలో ఎక్కువ జవాబులు నేర్చుకోవచ్చుని, తెలిపారు. తెల్లవారుజామున చదివితే మెదడు నేర్చుకున్న ప్రతి వాక్యాన్ని గుర్తుపెట్టుకుంటుందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందంతో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్కే మస్తాన్వలి ప్రిన్సిపల్ సమీరారెడ్డి పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో ఇటీవల నిర్మించిన భవన నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలను బుధవారం క్వాలిటీ కంట్రోల్ డీఈ ప్రసాద్ బాబు, జేఈ ఎం.బాబు రావులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.91 లక్షలతో ఆధునీకరించిన ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం తోపాటు కొలతలు సేకరించారు. అలాగే స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ.20లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి కొలతలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఆనందాన్ని పొందవచ్చు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ వార్షిక క్రీడోత్సవాలు - 2026ను ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌లు బుధవారం ప్రారంభించారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో రెండు రోజులపాటు వార్డ్ సచివాలయ కార్యదర్శులకు 'సింహపురి గ్రామ వార్డు సచివాలయ జాయింట్ యాక్షన్ కమిటీ' ఆధ్వర్యంలో పురుషులు, మహిళలకు వివిధ విభాగాలలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మేయర్, కమిషనర్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా మానసిక ఆనందాన్ని పొందవచ్చని, ఉద్యోగ విధుల నిర్వహణలో ఉన్న పని ఒత్తిడిని తగ్గించుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల నిర్వహణతో పాటు శారీరిక మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని, పోటీలలో క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. వార్డు సచివాలయ ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం జేఏసీ చేపట్టిన క్రీడా పోటీలు ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు. జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి




పోటీలు కూడా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జేఏసీ నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. అనంతరం జేఏసీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1వ తేదీ నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంత్రి డాక్టర్ పి.నారాయణ చేతులమీదుగా క్రీడా పోటీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మురహరి, నెల్లూరు నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హిమబిందు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, టీపీఆర్ఓ వాసు బాబు, జేఏసీ నిర్వాహకులు దారా సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ జెన్‌కో ప్రాజెక్టులో కార్మికుల పనితీరు భేష్

## ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు జగన్నాథం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న కార్మికుల పనితీరు బేష్‌గా ఉందని ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీరు జగన్నాథం అన్నారు. బుధవారం ప్రాజెక్టు సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శక్తి ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు చేశారు. స్థానిక అధికార పార్టీ నాయకులు మునుకూరు రవికుమార్‌రెడ్డి, ఉన్నతాధికారులు, స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, సిద్దేశ్వర రావు, వీరబాబు, స్టేట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, బాబి, సుబ్రహ్మణ్యం హాజరైనారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చీఫ్ ఇంజనీర్ మాట్లాడారు. ఏపీ జెన్కో ప్రాజెక్ట్‌లో నూతనంగా ఏర్పడిన యూనియన్ కార్యవర్గం కార్మికుల సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శక్తి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏపీ జెన్కో థర్మల్ కేంద్రం విభాగం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య, జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ కుమార్, కోశాధికారి హనుమయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జనవరి 14వ తేదీ జరుపుకునే వెటరన్స్ డే(మాజీ సైనికుల దినోత్సవం)ను పురస్కరించుకుని, మాజీ సైనికుల సన్మాన కార్యక్రమమును బుధవారం జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కే.కళాధర్, ఉపాధ్యక్షులు ఎం.రత్నయ్య ఆధ్వర్యంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి జి.హరికృష్ణ పర్యవేక్షణలో ముఖ్యఅతిథి జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ చేత 70 సంవత్సరాలు పైబడిన 30మంది సీనియర్ మాజీ సైనికులకు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. దేశం కోసం సేవలు అందించిన సైనికుల ధైర్యసాహసాలను, త్యాగాలను స్మరించుకుంటూ, వారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజును పాటిస్తారు. భారత సైన్యం యొక్క మొదటి కమాండర్-ఇన్-చీఫ్ కె.ఎం. కరియప్ప జనవరి 14, 1953న పదవీ విరమణ చేసినందుకు గుర్తుగా, 10వ డిఫెన్స్ ఫోర్సెస్ వెటరన్స్ డే జనవరి 14న జరుపుకుంటారు. సైనికులను గౌరవించడం, వారి త్యాగాలను స్మరించుకోవడం, వారి కుటుంబాలను గౌరవించడం, దేశభక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ఏబీపీఎస్‌ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి వింగ్ కమాండర్ శ్యాంప్రసాద్, ఏబీపీఎస్‌ఎస్పీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాలేపాటి వెంకట్, ఆఫీస్



సీనియర్ అసిస్టెంట్ సాయి వంశీ, ఆఫీస్ స్టాఫ్, సుమారుగా 80మంది మాజీ సైనికులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సైనిక్ భవనశీ దగ్గర అందరూ కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.

# కార్మికులు, ప్రాజెక్టు మధ్య సఖ్యత ఉండాలి



## యూనియన్ గౌరవాధ్యక్షుడు మునుకూరు రవికుమార్ రెడ్డి


**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కార్మికులు, ప్రాజెక్టు మధ్య సఖ్యత కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శక్తి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏపీ జెన్కో విభాగం గౌరవాధ్యక్షులు మునుకూరు రవికుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రాజెక్టులోని పినాకిని కాలనీ నందు నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర యూనియన్ నాయకులు హాజరు కాగా నూతన కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు మాట్లాడారు. కార్మికుల సమస్యల విషయంలో నూతన కార్యవర్గం తక్షణమే స్పందిస్తూ ఉండాలని సూచించారు. యూనియన్‌కు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గౌరవాధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, సిద్దేశ్వర రావు, వీరబాబు, శ్రీనివాసులు, బాబి, సుబ్రహ్మణ్యం, ఏపీ జెన్కో విభాగం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య, జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్ కుమార్, కోశాధికారి హనుమయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపును నిర్వహించేందుకు కృషి చేస్తాం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కంప సముద్రం ఎస్సీ కాలనీ ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ తరుణంలో బుధవారం బిజెపి నాయకులు గ్రామాన్ని సందర్శించి మెడికల్ క్యాంపును నిర్వహించేందుకు కృషి చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున తగు సహాయక చర్యలు కూడా తీసుకుంటామన్నారు. దీంతో పాటుగా పలువురి కిడ్నీ వ్యాధి సోకిన బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, మర్రిపాడు మండల బిజెపి కన్వీనర్ భోగాల మురళి రెడ్డి, వడ్డెర స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బత్తుల కృష్ణయ్య, కిసాన్ మౌజ్ జిల్లా ఉపాధ్యక్షులు జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'రాచపాళి రత్నవళి' ఆడియో విడుదల



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని మినీ టౌన్ హాలు నందు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్-రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ 'సంయుక్త ఆధ్వర్యాన రాచపాళి రత్నావళి' పద్యాలు ఆడియో విడుదల, బహుజన మహనీయుల చిత్రపటాల ప్రదర్శన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేరా యువ భారత్ జిల్లా అధికారి ఆకుల మహేంద్ర మాట్లాడుతూ.. నేటి యువతరానికి మహనీయుల చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బాగంగా బహుజనుల చిత్ర పటాలను చూపించడం చాలా సంతోషమని తెలిపారు. అనంతరం యువజన సర్వీసుల శాఖ ముఖ్యకార్య నిర్వహణాధికారి ఎ.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్- రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కే.మురళీమోహన్ రాజు, రాచపాలెం ఎంతో అభినందనీయులని వివరించారు. ఈసందర్భంగా సంగీత దర్శకులు దారా సురేష్, గాయకులు ఆకుతోట రమణయ్య లను సత్కరించారు. ఈకార్యక్రమంలో షేక్ రియాజ్ బాషా, అందె శ్రీనివాసులు, పాల జోష్న, అరవ రాయప్ప, మిరియాల రమణయ్య, దయాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కళాకారులు, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు జేసీ పరిశీలన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూ పాసు పుస్తకాలు, పీ.జీఆర్ఎస్, హౌసింగ్ ఫర్ ఆల్, సుమోటో కులధ్రువీకరణ పత్రాలకు సంబంధించి రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు అందజేసే వినతులను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. అనంతరం ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎల్.రామ్మోహన్, డిప్యూటీ తహసీల్దారు షాజియా, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆర్ఎ అబ్బాస్‌ఆలీ, వీఆర్వోలు మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, డీఈవో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవో స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం

నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ : నగరంలోని దర్గా మిట్ట ప్రాంతంలో ఉన్న ఏపీ ఎన్జీవో హోం నందు బుధవారం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుల తోపాటు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా వింగ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించి పలు సమస్యలు చర్చించడం జరిగింది. అలాగే ఫిబ్రవరి 8న జరిగే ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర అధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా డివి రమణలకు సంబంధించిన ప్యానల్ కు ఏపీఎన్జీవో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యవర్గం నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఫిబ్రవరి 8న జరిగే ఏపీఎన్జీవోస్ రాష్ట్ర ఎన్నికలకు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులం దరూ పాల్గొనవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బందారిపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాది రాజు రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయ వర్మ, ఎల్.పెంచలయ్య, కిరణ్, ప్రసాద్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సతీష్, సురేష్, రాజేంద్ర, రవికుమార్, రమ్య, కరుణమ్మ, బ్రహ్మేశ్వరరావు, జనార్ధన్, మల్లికార్జున్, గిరిధర్, నగర అధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి, కార్యదర్శి ఎంవి కృష్ణ కుమార్, మహిళా చైర్ పర్సన్ ఎల్.నవోదయ, కన్వీనర్ జి.లక్ష్మి, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కె.స్వర్ణలత, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రూప్2లో ఎంపికైన లాల్ అహ్మద్



మనుబోలు, మేజర్‌న్యూస్ : మనుబోలు మండల రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగంచేస్తూ గ్రూప్ 2లో విజయం సాధించి జీడీఏగా ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా లాలా అహ్మద్‌ను రెవెన్యూ సిబ్బంది అభినందించారు. తన కొడుకు గ్రూప్ 2లో మంచి ఉద్యోగం సాధించి పదోన్నతి పొంది నందుకు తండ్రి హెడ్ కానిస్టేబుల్ ఎస్కే మస్తాన్ ఆనందం అంతా ఇంతా కాదు. ఈ నేపాథ్యంలో లాలా అహ్మద్ గురించి క్లుప్తంగా.. నెల్లూరు జిల్లా పోలీసు డిపార్ట్మెంట్‌లో మనుబోలు ఎస్కె మస్తాన్ హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తున్నాడు. షేక్ మస్తాన్ (హెచ్‌సి 2392) చాంద్ భేగంలకు ఇద్దరు కుమారులు వీరిలో చిన్న కుమారుడు అజహర్ అహమ్మద్ హైదరాబాద్‌లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. పెద్ద కుమారుడు అయిన షేక్ లాల్ అహ్మద్ బీటెక్ చదివి అందరి లాగా సాఫ్వేర్ ఉద్యోగంకు పోకుండా ప్రభుత్వ ఉద్యోగం చేయాలని పట్టుదలతో గ్రూప్ వన్ పరీక్షకు హాజరై ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణుడై ఫైనల్‌లో వెనుకబడినా గవర్నమెంట్ ఉద్యోగమే చేయాలని పట్టుదలతో కాంపిటీటివ్ పరీక్షలకు హాజరవుతూ మొట్టమొదటిగా గ్రామ పంచాయతీ సెక్రటరీగ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి చిల్లకూరు, తిప్ప గుంటపాలెంలో సచివాలయంలో పనిచేశారు. రెండవ ఉద్యోగం జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా రావడంతో దాంట్లో జాయిన్ కాకుండానే గ్రూప్ ఫోర్‌కు శిక్షణ తీసుకొని మనుబోలు రెవిన్యూ కార్యలయంకు రెవెన్యూ డిపార్ట్మెంట్లో కూడా జూనియర్ అసిస్టెంట్గా అర్హత పొందినారు. అనంతరం రెవెన్యూ డిపార్ట్మెంట్లో మనుబోలు తాసిల్దార్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తూ ఉండి గ్రూప్ 2లో పాల్గొని ఇప్పుడు అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా(జీడీఏ)గా విజయవాడ సెక్రెటరియేటిలో ఎగ్జిక్యూటివ్ సర్వీసులో సెలెక్ట్ అవడం మీ కష్టానికి, అంకిత భావానికి నిదర్శనం అని మనుబోలు రెవిన్యూ సిబ్బంది కొనియాడారు. ఈ సాధించిన విజయం నీ భవిష్యత్తుకు మరింత మంచి మార్గాన్ని చూపిస్తుందని ఆశిస్తున్నాము. ఇంతటితో ఆగకుండా మరల గ్రూప్ వన్ పరీక్షకు కూడా హాజరై మంచి విజయం సాధించాలని కోరుకుంటూ ఉన్నాము. ఈ రోజులలో ప్రభుత్వ ఉద్యోగం రావడం చాలా కష్టము, అందరూ సాఫ్టేర్ కెళ్ళి డబ్బు సంపాదిస్తున్న అతని తండ్రి షేక్ మస్తాన్ తన కుమారుని కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రోత్సహించిన ఆ తండ్రి కి, కష్టపడి చదివి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా, (జీడీఏ) ఉద్యోగ అర్హత సంపాదించిన షేక్. లాల్ అహ్మద్ పలువురు అభినందనలు తెలు పుతున్నారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగండి

- మనల్ని బలమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికే జీవితంలో కష్టాలొస్తాయి.. దృఢంగా ఎదుర్కోవాలి
- కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : చదువు, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ఏ పరిస్థితినైనా జయించవచ్చని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్ లో కరోనా మహమ్మారి సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో హృదయపూర్వకంగా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన పోస్టాఫీసు పాస్‌బుక్స్, సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమం మొత్తం మానవీయత, ఆప్యాయత, ధైర్యం నింపే మాటలతో సాగింది. విద్యార్థులను పేరు పేరున పలకరించిన కలెక్టర్, వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆత్మీయంగా మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలు మనల్ని బలహీనుల్ని చేయడానికి కాదు, బలమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి వస్తాయని తెలిపారు. ఆత్మస్థైర్యంతో ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఒక స్పష్టమైన ప్రణాళికతో చదవాలని, ప్రతిరోజూ పాఠ్యాంశాలతోపాటు గతంలో చదివిన అంశాలను కూడా నెమరువేసుకోవాలని



సూచించారు. పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన అంశాలను గుర్తుపెట్టుకుంటే విజయం సులభమవుతుందని తెలిపారు. మానవ విలువలు, మంచి స్వభావమే జీవితంలో అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచిస్తూ, ఎప్పుడైనా సహాయం అవసరమైతే తనను నేరుగా సంప్రదించాలని విద్యార్థులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ ముఖాముఖీ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఆశ, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. కరోనా సమ యంలో తల్లిదండ్రులను కోల్పోయిన జిల్లాలోని 24 మంది విద్యార్థులకు పీఎం కేర్స్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.10లక్షలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సంబంధిత పోస్టాఫీసు పాస్‌బుక్స్‌ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్, బాలల సంరక్షణాధికారి సురేష్ అధికారులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి



వింజమూరు, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. తరతరాల నుంచి ఎదురు చూస్తున్న వెలుగొండ ప్రాజెక్టుకు తీవ్రమైన జాప్యం జరుగుతున్న సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలం చేయాలని మొదలుపెట్టిన ప్రాజెక్టులు పనులు జాప్యం జరగటంపై ఆవేదన వ్యక్తం చేశారు .ప్రకాశం నెల్లూరు కడప జిల్లాలలో వెనుకబడ్డ ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగ పడి రైతుల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతగానో తోడ్పడుతుందని తెలి పారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేసి వెనుకబడిన ప్రాంతాల ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాం. ఆ ప్రాంత శాసనసభ్యులు బడ్జెట్ అసెంబ్లీ సమా వేశాల్లో ఆ ప్రాంత ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రిని ఒత్తిడి చేసి భారీగా నిధులు మంజూరు చేయించి త్వరితగతన ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా మార్కాపురం కనిగిరి ఉదయగిరి బద్వేల్ నియోజకవర్గం వలసలను నివారించి గ్రామీణ ప్రాంత ప్రజానీ కాన్ని అభివృద్ధి ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.

## విలువిద్యలో గగన విహారి ప్రతిభ అభినందనీయం



నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ : నేషనల్ స్కూల్ లెవెల్ విలువిద్యలో తనదైన ప్రతిభా నైపుణ్యాలతో విజేతగా నిలిచి బంగారు కాంస్య పతాకాన్ని కైవసం చేసుకున్న గగన విహారి అభినందనీయుడని ప్రముఖ బీసీ నాయకుడు ఓట్టూరు సంపత్ రాజు యాదవ్ ప్రశంసించారు. ఈ మేరకు బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలా ఉన్నాయి. నేషనల్ స్కూల్ లెవెల్ లో నిర్వహించిన విలువిద్య (ఆర్చరీ) పోటీల్లో నెల్లూరు ప్రాంతానికి చెందిన మక్కి గగనవిహారి విజయం సాధించడం సంతోషదాయకమన్నారు. పిట్ట కొంచెం.. కూత ఘనం అన్నచందంగా స్థానిక బాలాజీనగర్‌లోని శ్రీ స్వామిదాసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 3వ తరగతి చదువుతున్న గగన్ విహారి చిన్న వయసులోనే తన ప్రతిభా సామర్థ్యాలకు పదును పెట్టి బంగారు పథకం సాధించడం నెల్లూరు జిల్లాకే గర్వకారణమన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తాం : ఏఓ

సీతారామపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని మండల అగ్రికల్చర్ అధికారి చెన్నారెడ్డి తెలిపారు. సీతారామపురం పంచాయతీకి 400 బస్తాలు, పబ్బులేటిపల్లి పంచాయతీకి 400 బస్తాలు, నెమళ్లదిన్నె పంచాయతీకి 400 బస్తాలు యూరియా, అందుబాటులో తెచ్చామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యూరియా కొరత ఉంది అనడం అవాస్తవమని, రైతులకు అవసరం వచ్చిన సమయంలో మిగతా పంచాయతీల పరిధిలో సైతం యూరియాను త్వరలోనే అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అవసరం లేకుండా రైతులు యూరియా కొని స్టాక్ పెట్టవద్దని తెలిపారు.

## ఇంటి విషయంపై వివాదం

వరికుంటపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన వరికుంటపాడు శివారు ప్రాంతమైన ఆంధ్రావారి పల్లిలో ఇంటి విషయమై బుధవారం ఇట్ల తిరుపతమ్మ అనే వృద్ధురాలిపై ఆమెకు చెందిన కుటుంబ సభ్యులు దాడికి పాల్పడినట్లు ఆరోపణ చేశారు. వివరాల్లోకెళ్తే.. ఇట్ల తిరుపతమ్మ అన్న పోనేటి తిరుపాలు, కూతురు లత మరో ముగ్గురు వ్యక్తులు తనపై దాడికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. తిరుపతమ్మ రెండు కాళ్లకు, కుడి చేతికి రక్తస్రావం కావడంతో ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఇరు వర్గాల పిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు.

## మిద్దెపైనుండి జారిపడ్డ మహిళ

వింజమూరు, మేజర్‌న్యూస్ : మండలంలో శంకవరం గ్రామానికి చెందిన ఆశా వాలంటీర్ లెక్కల వెంకటలక్ష్మి ప్రమాదవశాత్తు మిద్ది పైనుండి జారి పడి గాయాల పాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే వెంకట్ లక్ష్మి తన మిద్ది పైకి వెళ్లి కూరకు అవసరమైన కరివేపాకును కోస్తున్న క్రమంలో పిట్టగోడ ఒక్కసారిగా కూలడంతో దాంతో పాటుగా వెంకటలక్ష్మి కూడా మిద్దెపై నుండి పడిపోయింది దాంతో పాటుగా పిట్ట గోడపై ఉన్న ఇటుక ఆమె మీద పడడంతో వెన్నుపూస బలంగా గాయపడింది దాంతో వింజమూరులో ప్రైవేటు వైద్యశాలను సంప్రదించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.

# భక్తులకు దేవాదాయశాఖపై నమ్మకం కల్గించేలా కృషిచేయాలి



- సమాజహితమే దేవాదాయశాఖ లక్ష్యం
- 18నెలల్లో అనేక సంస్కరణలు
- కోట్లాదిరూపాయలతో ఆలయాల పున:నిర్మాణపనులు
- 603కోట్లతో 498ఆలయాల అభివృద్ధి
- జిల్లాలో 58ఆలయాలకు 118.45కోట్లు : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భక్తులకు దేవాదాయశాఖపై నమ్మకం కలిగించేలా ఆలయాల అభివృద్ధికి అధికారులు, స్థపతులు కృషిచేయాలని, ఆలయాల్లో జరిగే తప్పులను భగవంతుడు చూస్తున్నాడనే భయం, భక్తితో పనిచేయాలని, సమాజహితం కోసమే దేవాదాయశాఖ పనిచేస్తుందని, అధికారంచేపట్టిన 18నెలల్లోనే అనేకసంస్కరణలు తెచ్చి దేవాదాయశాఖను ప్రక్షాళన చేశామని, ఆలయాలను ఆధ్యాత్మికకేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఆయన తన కార్యాలయంలో దేవాదాయశాఖ అధికారులు, ఇంజనీర్లు, స్థపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి అభివృద్ధి, పునర్నిర్మాణపనులు తదితరాలగురించి వారితో చర్చించి సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 603కోట్లరూపాయలతో 498 ఆలయాల అభివృద్ధిపనులు చేపడుతున్నామని, నెల్లూరు జిల్లాలో 58ఆలయాల పునర్నిర్మాణానికి 118.45కోట్ల రూపాయలు మంజూరు చేశామని పేర్కొన్నారు. దేవాదాయశాఖ అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి ఆలయాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన సూచించారు. దేవాదాయశాఖపై నమ్మకం, భగవంతునిపై ప్రగాఢవిశ్వాసం కలిగించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని, ఆలయాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. గత ఐదేళ్ళలో ఆలయాల ప్రతిష్ట దిగజారిందని, తాము అధికారంలోకి వచ్చిన 18నెలల్లోనే ఆలయాల ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి ఆలయాలపవిత్రను కాపాడుతూ భక్తులకు భగవంతుని సాక్షాత్కారం చేయడమే ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ధూదీపనైవేద్యం స్కీమ్ ద్వారా చిన్నఆలయాలకు ఇస్తున్న 5వేలరూపాయలను 10వేలరూపాయలకు పెంచి అందిస్తున్నామని, ఆలయాల్లో అర్చకులకు 10నుండి 15వేలరూపాయలకు పెంచి ఇందజేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 27వేల ఆలయాలుండగా ప్రతి ఆలయం బాధ్యతను ప్రభుత్వం తీసుకొని ఆలనాపాలనా చూస్తుందని మంత్రి వివరించారు. ఆలయాలకు పాలకవర్గాలను కూడా నియమిస్తున్నామని, గత ప్రభుత్వం నియమించిన పాలకవర్గాలను గడువుసమయం తీరేవరకు కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారని ఆయన పేర్కొన్నారు. కక్షసాధింపు చర్యలకు తమ ప్రభుత్వం పాల్పడబోదన్నారు.పారదర్శకంగా పాలకవర్గాలను నియమిస్తున్నామన్నారు.

## కాశీబుగ్గ తరహా ఘటనలు జరగకుండా చర్యలు

కాశీబుగ్గతరహా ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రవేటు ఆలయనిర్మాణాలపై దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణ ఉండేలా త్వరలో చట్టం తెస్తామని, జిల్లాల్లో ప్రవేటు ఆలయాల జాబితాలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలు, దేవాదాయశాఖ అధికారుల వద్ద ఉంచుకోవాలని ఆయన సూచించారు. పండుగల సమయంలో ,ఉత్సవాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి ఆనం వెల్లడించారు. ఆలయాల్లో ఏతప్పులు జరిగినా శిక్షలు తప్పవని మంత్రి పేర్కొన్నారు. ఆగమశాస్త్ర విషయాల్లో కేవలం వేదపండితులు, ఆలయ అర్చకులకే పూర్తి నిర్ణయాధికారాలు ఉంటాయన్నారు. కేవలం పరిపాలనా విషయాల్లోనే అధికారుల ప్రమేయం ఉండేలా చట్టం తెచ్చామన్నారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్తీనెయ్యి, పరకామణిలో దోపిడీ విషయాల్లో గత ప్రభుత్వపాలకుల అక్రమాలు వెలుగుచూశాయని, ఇకనైనా బాధ్యతగా ప్రవర్తించాలని ఆయన హితవుపలికారు. ఆలయాల్లో తప్పులు జరిగితే భగవంతుడు చూస్తూ ఊరుకోబోడనిఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల పనులకు నిధులు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పురాతన, చారిత్ర్యాత్మక ఆలయాల పునరుద్ధరణకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశామని మంత్రి రామనారాయణరెడ్డి వెల్లడించారు. గత 15సంవత్సరాల్లో 210ఆలయాలకు 234కోట్ల రూపాయలు మంజూరుచేయగా తమ ప్రభుత్వం కేవలం 18నెలల్లోనే 288ఆలయాలకు 221కోట్ల రూపాయలు మంజూరుచేశామని ఆయన వివరించారు. గతంలో ఉన్నపాతవి, తాము మంజూరుచేసినవి అన్నీ 498ఆలయాల అభివృద్ధికి 603కోట్ల రూపాయలును దేవాదాయశాఖ, దాతల సహకారంతో ఖర్చు చేస్తున్నామని ఆనం వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో 58ఆలయాల పునర్నిర్మాణపనులు చేపడుతున్నామని, 118.45కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. ధూపధీపనైవేధ్యం స్కీమ్ ద్వారా జిల్లాలో 141ఆలయాలకు ప్రతినెలా 10వేల రూపాయలను అర్చకుల ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు. సోమశిల సోమేశ్వరాలయం, అమ్మవారి ఆలయాలు, నెల్లూరు వేణుగోపాలస్వామి ఆలయం, నవాబుపేట శివాలయం, ఇరుకళళపరమేశ్వరి ఆలయం, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, ఉదయగిరిలోని వేణుగోపాలస్వామి ఆలయం, నర్రవాడ వెంగమాంబ ఆలయం, బిట్రగుంట శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బిసి కాలనీల్లో గ్రామదేవతల ఆలయాలు, రామాలయాల నిర్మాణాలు, మరమ్మత్తులుకుగాను 5లక్షల రూపాయలవంతున 78ఆలయాలకు నిధులు మంజూరు చేశామని మంత్రి ఆనం వెల్లడించారు. వాటిని త్వరగా పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఆలయాలను అభివృద్ధి చేస్తూ సనాతనహిందూధర్మాన్ని, ఆలయాల పవిత్రలను కాపాడుతూ భక్తుల జయజయధ్వానాలతో ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలుగొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్షాసమావేశంలో జిల్లా దేవాదాయశాఖాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, అన్ని ఆలయాల ఇవోలు, ఇంజనీర్లు, స్థపతులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటురోడ్ల నిర్మాణం.. సైడుకాలువలు శూన్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దకాలం అరిచిగీపెట్టగా సిమెంటురోడ్లు నిర్మించారు. సైడుకాలువలు ఏర్పాటు చేయలేదు. ఆకాలనీకి మురుగునీరు ఎటూవెళ్లలేని పరిస్థితి. దాంతో అనారోగ్యకరవాతావరణంలో కాలంగడుపుతుంటారు. సిమెంటు రోడ్లు ఎలాగో వేసి ఐదేళ్ళు దాటింది. సైడుకాలువలకు మరో దశాబ్దం వేచిచూడాల్సిందేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇది పాలకుల కక్షా, వివక్షా అని కాలనీవాసులు ప్రశ్నిస్తుంటారు. అయినా స్పందించే పరిస్థితి లేనేలేదు. ఈకాలనీ ఆత్మకూరు పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు మజరా గ్రామ బస్టాండు వద్దనే ఉన్న అరుంధతీయకాలనీ. అందరూ ఎస్సీలే. ఎప్పుడు అడిగినా నిధులకొరత అంటుంటారు. ఎస్సీ, ఎస్టీ నిధులంటారు, ఉపాధిహామీ నిధులంటుంటారు. కానీ ఈకాలనీకి మాత్రం మోక్షం కలుగడంలేదు. స్వచ్ఛత, పరిశుభ్రత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతయేసేవ, స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్రా, మన ఊరు–మనిపరిశుభ్రత, స్వచ్ఛసంకల్ప అనే అనేకపేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తుండే ప్రభుత్వం అనేకదపాలు కాలనీవాసులు అరిగిచీపెడుతున్నా. పత్రికలు ఘోషిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈకాలనీవాసుల ఆవేదన అంతాఇంతా కాదు. అధికారులు తమ కాలనీపట్ల కక్షచూపుతున్నారా, వివక్ష పాటిస్తున్నారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈకాలనీలో రోడ్లు అధ్వాన్నంగా, సైడు కాలువలు లేకుండా వారు దుర్గంధంమద్య, అసౌకర్యం మద్య జీవనం సాగిస్తుండేవారు. దశాబ్ధంపాటు అరిచిఅరిచి అలసిపోయే తరుణంలో ఏడేళ్ళక్రితం కాలనీలో సిమెంటు రోడ్లు నిర్మించారు. కానీ సైడు కాలువలుమాత్రం ఏర్పాటు చేయలేదు. దాదాపు 40కుటుంబాల ఎస్సీలు అక్కడ నివాసాలున్నారు. అప్పటికీ రోడ్ల అంచున కొంతమేరకు వారే కాలువలను త్రవ్వకున్నారు. ఈకాలనీకి తూర్పు, దక్షిణం రెండువైపులా పంటపొలాలు ఉన్నాయి. అటు మురుగునీరు వెళ్ళే పరిస్థితి లేదు. పడమరవైపు ఎత్తుగా ఉన్నందున అటుగా నీరు వెళ్ళే పరిస్థితి లేదు. ఉత్తరం వైపు ఆత్మకూరు–సోమశిల మార్గం అంచున పెద్దకాలువ ఉంది. కాలనీలో సైడు కాలువలు నిర్మించి ఆనీటిని ఉత్తరంవైపు కాలువలోకి మళ్ళిస్తే వారికి దుర్గంధం బెడద తప్పుతుంది. కాలనీలో మురుగునీరు నిల్వ ఉంటూ తరచూ జ్వరాలు సోకడం, గతంలో ఒకే ఏడు ఐదారుమందికి డెంగ్యుసోకి నెల్లూరు, చెన్నైలకు వెళ్ళి చికిత్సలు చేయించుకున్నారు. రోడ్డు అంచూన మురుగునీరు ఎటూవెళ్ళే పరిస్థితి లేని విషయం గతంలో అనేకమంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు వారు విన్నవించినా ఏమాత్రం ఫలితంలేకపోయింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు, నాయకులు స్పందించి కాలనీలో పరిస్తితి పరిశీలించాలని, తగు చర్యలు తీసుకోవాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. కదలిక వస్తుందేమో చూడాల్సి ఉంది.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాపిత సమ్మెలో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ)లు పాల్గొంటారని మండల తహసిల్దార్ జయవర్ధన్ రెడ్డి, అంగన్వాడి వర్కర్లు పాల్గొంటారని జణూూ పద్మావతి ఆశా వర్కర్లు పాల్గొంటారని వైద్యాధికారి అనూష, సీఐటీయు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముందస్తు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ.. కార్మికులందరూ ఏకమై సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సార్వత్రిక సమ్మె జరుగుతుందని, కనీస వేతనం ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు, విబి జీ రాశీ జీ స్కీం రద్దు చేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని వంటి ప్రధాన డిమాండ్లపై సమ్మె జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిలకు, ఆశా వర్కర్ లకు, వీఆర్‌ఏలకు, వెలుగు ఋూలకు ఇచ్చిన హామీలపై స్పందించకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, వెలుగు వీఓఏలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత, అరుణ, నూర్జహాన్, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జ్యోతి, సునీత, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కార్యదర్శి చాపల రవి, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి మూడు స్థానాలు సాధించే..

# విద్యార్థుల భవిష్యత్ బాధ్యత నాది : ఇన్‌చార్జ్ మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలల్లో పదో తరగతి అభ్యసిస్తున్న విద్యార్థుల ఈ ఏడాది పరీక్ష ఫలితాలలో మొదటి మూడు స్థానాలు సాధించే విద్యార్థుల భవిష్యత్తు విద్యా బాధ్యతలను పూర్తిస్థాయిలో తాను తీసుకుని, అత్యున్నత స్థాయి కళాశాలల్లో విద్యా వసతులు కల్పించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతానని ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రకటించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల కోసం పరీక్షలలో అవలంబించాల్సిన ప్రజెంటేషన్ విధానాలు, హ్యాండ్ రైటింగ్ అంశాలపై స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ రూప్ కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచన మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో అధునాతన వసతులు కల్పించి విద్యార్థులకు అత్యున్నత విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. వీఆర్ మున్సిపల్ కళాశాలను పునః ప్రారంభించి నిరుపేద చిన్నారులకు విద్యా వసతులను కల్పిస్తూ వారి జీవితాలలో ఉన్నత స్థాయి మార్పులు కలిగేలా శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలలో మొదటి మూడు స్థానాలు సాధించే మున్సిపల్ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు బాధ్యతలు తాను పూర్తిస్థాయిలో చేపట్టి, విద్యార్థులు కోరుకున్న కళాశాల, కోరుకున్న కోర్సులతో పాటు వారి ఉన్నత విద్యాభ్యాసం కోసం అవసరమైన ఇతర వసతులు అన్ని స్వయంగా తానే కల్పించి వారి జీవితాలను సుస్థిరం చేయాలని సంకల్పించానని ప్రకటించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి శిక్షకులు అందిస్తున్న శిక్షణలోని మెలకువలను పరీక్షలలో పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని మేయర్ ఆకాంక్షించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు మిగతా పాఠశాలలకు దీటుగా పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, మున్సిపల్ పాఠశాలలను ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. శిక్షకులు, ప్రఖ్యాత హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లికార్జునరావు విద్యార్థులకు అందించిన శిక్షణలో భాగంగా స్పష్టమైన రాత, సమయ నిర్వహణ, సమాధానాల క్రమబద్ధత మంచి మార్కులకు తద్వారా మంచి ఫలితాలకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సిటీ, రూరల్ ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో 'ఆంగ్ల బోధన'పై జాతీయ సదస్సు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యు) ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ముగిసింది. 'ఆంగ్ల భాష, సాహిత్య బోధనలో ఇటీవలి ధోరణులు' అనే అంశంపై ఈ సదస్సును ప్రధాన్ మంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (పీఎం-ఉషా) నిధుల సహకారంతో నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. విద్యార్థుల నైపుణ్యాభి వృద్ధికి ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతికత కీలకమని పేర్కొన్నారు. విజ్ఞాన మార్పిడికి ఇటువంటి జాతీయ సదస్సులు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీఎల్. ఐజాక్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికత విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనాశక్తిని పెంపొందిస్తుందని అన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు పరిశోధనాధారిత బోధన అత్యంత అవసరమని వివరించారు. కార్యక్రమం అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు, పరిశోధకులకు డాక్టర్ కె.సునీత చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హనుమారెడ్డి విజయ, సదస్సు సమన్వయకర్త డాక్టర్ రాజోలు ప్రభాకర్, విభాగాధిపతి డాక్టర్ శ్యామ్‌సుందర్ భగవాన్ బోడవులతో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూటికి నూరు శాతం ఫలితాలే లక్ష్యం

▸ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా సోషల్ వెల్ఫేర్ శాఖ కృషి చేస్తోందని డిప్యూటీ డైరెక్టర్ కె.శోభారాణి అన్నారు. బుధవారం పొదలకూరులోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఆరు మండలాలకు చెందిన హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ క్లాసులు ఎంతో ఉపయోగకరంగా మారాయని తెలిపారు. మోటివేషన్ కార్యక్రమాల అనంతరం విద్యార్థుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోందని, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసంతో చదువుతున్నారని అన్నారు. గత ఏడాది 89శాతం ఫలితాలు సాధించగా ఈసారి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా సమిష్టిగా కృషి చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం రిటైర్డ్ ఏఎస్‌డబ్ల్యూఓ నరసింహారెడ్డి పదో తరగతి విద్యార్థులకు అందించిన జామెట్రీ బాక్సులను మొత్తం 91 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి సహకారం ఎంతో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఏఎస్‌డబ్ల్యూ సుధామణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అత్యంత పవిత్రమైన భీష్మ ఏకాదశి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నేడు జరుగనున్న భీష్మ ఏకాదశి అత్యంత పవిత్రమైన రోజుగా పరిగణించబడుతోంది. ఈ ఏడాది భీష్మ ఏకాదశి (జయ ఏకాదశి) విశేషమేమిటంటే, విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన ఏకాదశి, గురువారం కలిసి రావడం వల్ల ఈ రోజు ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఏకాదశి తిథి ప్రారంభం బుధవారం సాయంత్రం 04:35 గంటలకు మొదలై ఈరోజు మధ్యాహ్నం 01:55 గంటలకు ముగింపు ఉంటుంది. సూర్యోదయ తిథి ప్రకారం జనవరి 29వ తేదీనే భక్తులు ఉపవాసం, పూజలు నిర్వహించాలి. మాఘ మాసంలోని శుక్ల పక్ష ఏకాదశినే భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అని అంటారు. ఈ రోజుకు రెండు ప్రధాన కారణాల వల్ల ప్రాముఖ్యత ఉంది. విష్ణు సహస్రనామ జయంతి, కురుక్షేత్ర యుద్ధం తర్వాత అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు, పాండవులలో పెద్దవాడైన ధర్మరాజుకు శ్రీకృష్ణుడి సమక్షంలో విష్ణు సహస్రనామాలను బోధించిన రోజు ఇదే. అందుకే దీనిని 'విష్ణు సహస్రనామ జయంతి'గా జరుపుకుంటారు.

భీష్ముడి మోక్షం, ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చేవరకు వేచి చూసిన భీష్ముడు, ఈ రోజునే తన ప్రాణాలను విడిచి శ్రీకృష్ణుడిలో ఐక్యం చెందారు.నేడు మాగుంట లేఔట్ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో, నెల్లూరు రంగనాయకుల పేట శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథస్వామి వారికి ఉదయం తిరుమంజనం, సాయంత్రం గరుడ సేవ, పేట ఉత్సవం జరుగును. మహాత్మాగాంధీ నగర్ కృష్ణమందిరంలో, చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలోని మురళీకృష్ణ మందిరం తదితర ఆలయాల్లో విశేషంగా పూజలు, వ్రతాలు జరుపబడును.

## జగన్నాథ రథయాత్రకు వీపీఆర్ దంపతుల విరాళం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హరే కృష్ణ మంత్ర ప్రచారమే లక్ష్యంగా నెల్లూరు ఇస్కాన్ సంస్థ చేపట్టనున్న 13వ జగన్నాథ రథయాత్రకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దాతృత్వాన్ని చాటారు. ఈ నెల 31న నెల్లూరు నగరంలో జరగనున్న జగన్నాథ రథయాత్రకు రూ.6లక్షల చెక్కును బుధవారం విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఇస్కాన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి దంపతులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. విపిఆర్ దంపతులు ఇస్కాన్ రథయాత్రకు తమవంతు సంపూర్ణ మద్దతు అందించారని ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. రథయాత్ర సందర్భంగా ప్రతి ఏటా 6లక్షల ఆర్థిక సహాయం అందించి భక్తుల కొరకు ప్రత్యేక భోజన వసతి కల్పిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విపిఆర్ దంపతులకు సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీసులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈనెల 31న మధ్యాహ్నం 2.30గంటలకు కలెక్టరేట్ ఆఫీసు సమీపంలో ప్రారంభం కానున్న రథయాత్ర సాయంత్రం 7గంటలకు టిటిడి కల్యాణ మండపం వరకు సాగనుంది.

## అందుబాటులో లేని అధికారులు



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** వివిధ పనుల నిమిత్తమై మండలంలోని పలు ప్రాంతాలనుండి స్థానిక తహశీల్దారు కార్యాలయానికి వచ్చే వారు అధికారులు అందు బాటులో ఉండక పోవడంతో అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రింది స్థాయి సిబ్బంది సైతం కార్యాలయం లోఅందుబాటులో లేకపోవడం, ఒక వేళ ఉన్నా ఏ అధికారి ఎప్పుడు వస్తారో చెప్పలేక పోవడంతో ఉదయం వచ్చిన తాము సాయంత్రం వరకు కార్యాలయం బయట పడిగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా తహశీల్దారు చర్యలు చేపట్టి కార్యాలయ సమయంలో అధికారులు, సిబ్బంది అందు బాటులో ఉండేలా చేసి తమ పనులు సత్వరం జరిగేలా చూడాలని ప్రజలు కోరుచున్నారు.

## ఆఖరి మజిలీకు.. అష్ట కష్టాలు!

● స్మశానానికి దారి లేక అవస్థలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** అందరికీ బ్రతికినంత కాలం కష్టాలు ఉంటే.. ఆ ఊరి వాళ్లకు మాత్రం చచ్చినా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళితే.. పొదలకూరు మండలం, భోగసముద్రం హరిజనవాడలో చాన్నాళ్ళ నుంచి స్మశాన వాటికకు దారి లేదు. 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉండటం బాధాకరం. గ్రామంలో ఎవరైన చనిపోతే పొలం గట్ల మధ్యలో నుండి అష్ట కష్టాలు పడుతూ స్మశానికి చేరుకోవాల్సిన పరిస్థితి. బుధవారం గ్రామానికి చెందిన సూరిపోగు తిరుపాలయ్య (70) మరణించగా, ఆయన అంతిమ యాత్ర కోసం కుటుంబ సభ్యులు వరి చేను పొలాల్లో నుంచి పాడే మోస్తుకెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. పాలకులు, అధికారులు ఇకనైనా ఆ గ్రామంలో స్మశాన వాటికకు వెళ్ళడానికి సరైన రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## మండలంలో యూరియా కొరత లేదు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదని పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం వెంకటాచలం పీఏసీఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యకరమని ఆయన విమర్శించారు. తమ నాయకుడు ఎన్నికల్లో ఓడినా గెలిచినా రైతుల సమస్యలపై రాజీ పడకుండా పోరాటం చేస్తారని రావూరు రాధాకృష్ణమ నాయుడు స్పష్టం చేశారు.

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## గంజాయి అక్రమ రవాణా విక్రయదారుల ఆట కట్టించిన పోలీసులు

**నెల్లూరు అర్బన్/ క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పట్టణంలో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగంగా నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య పర్యవేక్షణలో నెల్లూరు పట్టణ ఎస్డిపిఓ దీక్ష ఆధ్వర్యంలో వేదాయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు వారి బృందంతో కలిసి వేదాయపాలెం స్టేషన్ పరిధిలోని నెల్లూరు రూరల్ మండలం వైయస్సార్ నగర్ 9వ వీధిలో హౌస్ నెంబర్ 3065లో ఉంటున్న వారిని అక్రమ రవాణా, విక్రయాలు కొరకు వారి ఇంట్లో దాచి వచ్చిన గంజాయిని గుర్తించి తహసిల్దార్ సమక్షంలో స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆరవ ఓం రాజేష్ సయ్యద్ లియాకత్ ఓట్ల జాన్ వెస్లీల




ను అదుపులోకి తీసుకున్నారు. ఈ గంజాయి చేదనలో కీలక పాత్ర వహించిన వేదాయపాలెం సిఐ కే శ్రీనివాసరావుతో పాటు హెడ్ కానిస్టేబుల్ జిలాని, కానిస్టేబుల్ రాజ్ కిషోర్, వెంకట్, శ్రీనివాసులు, గురు, మహేష్, నాగరాజులను అభినందించారు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయిల అరెస్టు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** చెడు వ్యసనాలకు బానిసై నగదు కోసమే దొంగతనం నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ స్కూటీ కత్తులు స్వాధీనం పోలీసులను పాత కక్షలు మనసులో పెట్టుకుని ఈదురు సుశాంత్‌ను కాసుమోహన్ కాకాని రాజేష్, బోడెత్తుల శ్రీనివాసులు, కాసు కళ్యాణ్ కోలగట్ల ఉమ్మయ్య అనువాదులందరూ కలిసి దారిలో పెద్దగా కేకలు వేస్తూ ఒక మోటార్ సైకిల్ స్కూటీపై వచ్చి నడుచుకుంటూ వెళుతున్న ఈదురు సుశాంత్ పై కత్తి పెడుతూ ఫిర్యాదు అయిన సుశాంత్ పై గుద్దడం జరిగింది. ఆ సమయంలో అడ్డం వచ్చిన సుశాంత్ అన్న హర్షవర్ధన్, స్నేహితుడు అమీన్ అడ్డుపడగా వారిని కూడా చేతులు కాలితో కొట్టారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై రూరల్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ సంఘటన విషయమై పోలీసులు దర్యాప్తు చేసి సదరు ముద్దాయిలను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తమ సిబ్బందిని అభినందించారు. విచారణ చేసి దర్యాప్తును వేగవంతంగా చేపట్టిన నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, రూరల్ సీఐ వేణు, ఎస్సై సుధీర్, లక్ష్మణరావు, ఎస్ఐ రఫీ, హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ మోహన్ బాబును అభినందించి రివార్డుల కొరకు ఎస్పి సిఫారసు చేశారు.

# ఆత్మకూరులో ముందుకుసాగని గృహనిర్మాణం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ఏడాదిన్నర కాలంగా మంజూరైన పక్కాగృహాల నిర్మాణం పరిస్థితి చూస్తుంటే ఏమాత్రం ముందుకు సాగడం లేదు. మండలంలోరిటీవల పరిశీలిస్తే కేవలం 18.6శాతం గృహాలు మాత్రమే పూర్తికాగా 24 గృహాల పనులు ప్రారంభం కాకపోగా 352గృహాలు పునాదులకే పరిమితమై ఉన్నాయి. నుడా, పిఎంఏవై పథకాల ద్వారా ఆత్మకూరు మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను 569గృహాలు ప్రభుత్వం నుండి మంజూరయ్యాయి. మండలంలోని అప్పారావుపాళెంకు 6, ఆరవేడుకు 1, బండారుపల్లికి 26, బట్టేపాడుకు 34, బోయలచిరువెళ్ళకు 55, చెర్లోయడవల్లికి 45, దేపూరుకు 2, కరటంపాడుకు 59, మహిమలూరుకు 105, మురుగుళ్ళకు 21, నాగులపాడుకు 4, నల్లపురెడ్డిపల్లికి 7, నారంపేటకు 8, నువ్వురుపాడుకు 8, పడకండ్లకు 23, పమిడిపాడుకు 4, రావులకొల్లుకు 3, వాసిలికి 76, వెన్నవాడకు 5 ఇళ్ళు మంజూరయ్యాయి. అందులో 106గృహాల నిర్మాణాలు పూర్తికాగా 24 నిర్మాణాలు ప్రారంభం కాలేదు. 352గృహాలు పునాదులకన్నా తక్కువలో నిలిచిపోయి ఉన్నాయి. 35గృహాలు పునాదుల స్థాయిలో, 9గృహాలు లింటిల్‌లెవల్‌లో, 19గృహాలు రూఫ్‌లెవల్‌లో, 27గృహాలు శ్లాబ్‌లెవల్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక్కో గృహానికి 1.80లక్షల రూపాయలు వంతున మంజూరు చేస్తుండగా ఇటీవల అదనంగా బిసిలు, ఎస్‌సిలకు 50వేలరూపాయలు, ఎస్‌టిలకు 70వేల రూపాయల వంతున మంజూరుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయినా గృహనిర్మాణంలో పురోగతి అత్యంత నీరసంగా కన్పిస్తోంది. కాగా మండలంలో గృహాలు మంజూరు చేయాలంటూ ఆన్‌లైన్‌లో 919మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 569మందిమాత్రమే తగిన డాక్యుమెంట్లు జతపరచగా మిగతావారు జతపరచలేదు. మండలంలోని అప్పారావుపాళెంలో ఆరుగృహాలకుగాను 2పూర్తయ్యాయి. ఆరవేడులో 1గృహంకాగా అది పూర్తయింది. బండారుపల్లిలో 26కు గాను ఒక్కటికూడా పూర్తికాలేదు. బట్టేపాడులో 34గృహాలకుగాను 3పూర్తయ్యాయి. బోయలచిరువెళ్ళలో 55గృహాలకుగాను 9పూర్తయ్యాయి. చెర్లోయడవల్లిలో 45గృహాలకుగాను 15పూర్తయ్యాయి. దేపూరులో 2ఇళ్ళకు గాను ఒక్కటికూడా పూర్తికాలేదు. కరటంపాడులో 59 గృహాలకు గాను 3పూర్తయ్యాయి. మహిమలూరులో 165 గృహాలకు గాను 17 పూర్తయ్యాయి. మురుగుళ్ళలో 21 గృహాలకు గాను ఆరు పూర్తికాగా నాగులపాడులో నాలుగు గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నల్లపురెడ్డిపల్లిలో 7గృహాలకుగాను ఐదు పూర్తయ్యాయి. నారంపేటలో 8గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నువ్వురుపాడులో 8గృహాలకుగాను నాలుగు పూర్తయ్యాయి. పడకండ్లలో 23 ఇళ్ళకుగాను 9పూర్తికాగా పమిడిపాడులో 4ఇళ్ళకుగాను నాలుగు పూర్తికాగా రామస్వామిపల్లిలో 17కుగాను ఒక్కటి, రావులకొల్లులో 3కుగాను 3, వాసిలిలో 76కుగాను 18, వెన్నవాడలో 5కుగాను 3పూర్తయ్యాయి. అర్హులందరికీ అవసరమైనన్ని గృహాలు మంజూరు చేయించేందుకు ఆత్మకూరు అభివృద్ధిప్రదాత, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సిద్ధంగా ఉండగా గృహాలను వెంటనే ప్రారంభించి పనులు పూర్తిచేయాలని పదేపదే అధికారులు కోరుతున్నా ఆత్మకూరు మండలంలో గృహనిర్మాణం అత్యంత నత్తనడకన సాగుతోంది. మరి పురోగతి లభిస్తుందో లేదో చూడాల్సి ఉంది. అదీగాక లబ్దిదారులకు గతంలో లేఅవుట్‌లలో స్థలాలు కేటాయించి ఉన్నా వారు స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయినా లక్ష్యసాధనలో ఫలితం నిరాశాజనకంగా ఉంది.

# ఏపీ జెన్కో ప్రాజెక్ట్ హాట్ లైన్ సిబ్బంది చక్కగా పని చేశారు

## ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ జగన్నాథం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంలో జరిగిన సాంకేతిక ప్రమాదానికి సంబంధించి విజయవాడ కేంద్రంగా వచ్చిన హాట్ లైన్ బృందం 4 గంటల పాటు చక్కగా పనిచేసి సమస్యను పరిష్కారం చేశారని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు జగన్నాథం వెల్లడించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఐసోలేటర్ హమ్స్ క్రాక్ ఇచ్చిన విషయాన్ని ఇంజనీర్లు గుర్తించి పై సిబ్బందికి తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. మరమ్మత్తులకు వస్తున్న సందర్భంలోనే ఈలోగా ప్రమాదం జరిగిందని చీఫ్ ఇంజనీరు తెలిపారు. కొంతమంది చిన్న ప్రమాదాన్ని పెద్దగా ప్రచారం చేశారని ఆయన అన్నారు. ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.

# హాట్ లైన్ సిబ్బంది 4 గంటల పాటు విధులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడ కేంద్రంగా ఉన్న ఏపీ జెన్కో ప్రాజెక్టు హాట్ లైన్ సిబ్బంది దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంలో నాలుగు గంటల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించి విద్యుత్తు లేకుండా పనులు ముగించారు. స్విచ్ యార్డ్ వద్ద ఐసోలేటర్ హమ్స్ విద్యుత్ వేడికి కరిగిపోయి దగ్ధం కాగా ప్రాజెక్ట్‌లో జరిగిన స్వల్ప సాంకేతిక ప్రమాదం అందరికీ తెలిసిందే. హాట్‌లైన్ బృందం అయిన వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, వెంకన్న బాబు, శ్రీనివాసులు మరో ఐదు మంది ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వారు కాలిపోయిన సామాగ్రిని తొలగించారు. వాటి స్థానంలో కొత్త వస్తువులు అమర్చినారు. ఒకవైపు విద్యుత్ సరఫరా చేస్తూనే మరోవైపు ప్రత్యేకమైన షూట్ ధరించి పనులు చేశారు.

## ఇంచార్జ్ మేయర్‌ను కలిసిన

# రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్చార్జ్ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్‌ను నూతనంగా రెవెన్యూ విభాగం ఇన్‌స్పెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.కృష్ణకిషోర్, సిహెచ్. కృష్ణంరాజు, ఎస్.అజయ్‌లు కార్యాలయంలోని మేయర్ చాంబర్లో బుధవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటికే నగరపాలక సంస్థలో పదిమంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఉండగా ఈ ముగ్గురితో 13 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కావడం విశేషం. గతంలో కృష్ణంరాజు, కృష్ణ కిషోర్, అజయ్‌లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా పని చేసి ఉన్నారు. మళ్లీ వీరిని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా నియమిస్తూ కమిషనర్ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు.